# India’s First Information Age Museum (IAM) launches IGNITE at IIT Hyderabad to Inspire Future Innovators

**Highlights**

- Landmark initiative of FORTESS jointly with IIT Hyderabad to showcase the technologies, ideas and innovators shaping the Information Age
- Interactive museum to showcase the journey from the Industrial Age to the Information Age
- Designed to inspire school students, young innovators, entrepreneurs and technology enthusiasts
- Museum to feature immersive exhibits on AI, Computing, Robotics, Advanced Manufacturing, Startups and future technologies

**Hyderabad, June 29, 2026:** In a first-of-its-kind initiative aimed at inspiring the next generation of innovators, the Indian Institute of Technology Hyderabad (IITH), in partnership with FORTESS (Forum of Erstwhile TCS Leaders and leading IT Advisors), launched **IAM IGNITE (Information Age Museum – IGNITE)** at the IITH campus. The groundbreaking ceremony marks the beginning of a unique national museum initiative dedicated to showcasing the ideas, technologies, innovators and breakthroughs that have transformed the world during the Information Age.

The museum, coming up at IITH, is envisioned as an immersive and interactive destination where visitors can explore the evolution of technology—from the Industrial Revolution to today's era of Artificial Intelligence, Digital transformation, Robotics, Advanced Manufacturing and Entrepreneurship. Designed for students, educators, researchers, entrepreneurs and the general public, IAM IGNITE seeks to make complex technologies accessible, engaging and inspiring.

The initiative aligns with growing efforts of IITH to open its doors to young learners and school students through programmes such as campus visits, innovation outreach activities and technology demonstrations. The museum is expected to become a key attraction for students visiting the campus, helping them understand how scientific discoveries and engineering innovations shape everyday life and create opportunities for the future.

Unlike conventional museums that focus on preserving the past, IAM IGNITE will focus on the future. Through interactive exhibits, digital experiences, simulations, storytelling and hands-on engagement, visitors will experience the technologies that are driving the next wave of human progress. The museum will feature themes including Computing and Communication technologies, Artificial Intelligence, Robotics and Automation, Advanced Manufacturing, Industry 4.0, Space and Aerospace technologies, Startup ecosystems, Digital transformation, and India's contributions to Science, Technology and Nation-building.

The museum will also highlight the remarkable transformation brought about by the Information Age, including the rise of the digital economy, India's software revolution, technological entrepreneurship and future innovations that are expected to shape the coming decades.

Speaking on the occasion, **Prof. B S Murty, Director, IIT Hyderabad**, said:
*“The Information Age has transformed every aspect of human life and continues to redefine how we learn, work, communicate, and innovate. IAM IGNITE will be a platform where technology, knowledge, and inspiration come together. We envision it as a space where students, researchers, and visitors can experience the remarkable journey of innovation, understand the technologies*

*shaping our future, and be inspired to become creators of the next generation of solutions. As IITH increasingly engages with school students and young innovators through campus visits and outreach programmes, this museum will serve as a gateway to spark curiosity, encourage exploration, and nurture future scientists, engineers, entrepreneurs, and changemakers and thereby strengthen scientific temper among children, particularly."*

**Mr. S. Mahalingam, Vice President, FORTESS (**Forum of Erstwhile TCS Leaders and leading IT Advisors**), said:** *"IAM IGNITE is more than a museum; it is a catalyst for curiosity, innovation, and aspiration. By bringing together stories of technological advancement, pioneering research, entrepreneurial success, and future possibilities, the museum will inspire visitors to become active participants in shaping the next chapter of the Information Age. We believe this initiative can evolve into a national platform for innovation awareness and future-ready thinking, particularly for young minds who will define India's technological future."*

Mr. Birad Yajnik of Visual Quest, the curator of IAM, said that real change begins at the grassroots—where technologies of the Information Age become the transformative force that uplifts every village in Bharat.

The museum is expected to open to visitors by **December 2026** and will become part of a broader national network of Information Age Museums planned across India. By bringing together academia, industry, government and society, the initiative aims to create a vibrant platform for innovation awareness, technology education and future-ready thinking.

---

**About IAM**

IAM (Information Age Museum) is conceptualized as a national network of several connected phygital museums located in premier institutions reaching out to thousands of visitors across India. Multiple IAM IGNITEs aim to become a landmark destination for learning, inspiration, and discovery. These museums will combine the rigor of science with the power of storytelling to create memorable experiences that encourage curiosity, creativity, and innovation.

By connecting academia, industry, government, and society, IAM seeks to inspire future generations of scientists, engineers, entrepreneurs, researchers, and changemakers while highlighting India's growing role in the global innovation landscape.

**About FORTESS**

**FORTESS** is a not-for-profit organization of Erstwhile TCS Leaders and leading IT Advisors**,** who have come together towards societal development. The organization focuses on promoting technology, innovation, manufacturing excellence, future skills, education, and social impact through collaborations with academia, industry, government, and research institutions. By leveraging the collective experience of seasoned professionals, FORTESS works to inspire innovation, support knowledge-sharing initiatives, and create platforms that help nurture the next generation of technologists, entrepreneurs, and changemakers.

**About IIT Hyderabad:**

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17+ years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588$^{th}$ in the QS World University Ranking 2027 and 270$^{th}$ in QS Asian University Rankings 2026 (123$^{rd}$ global ranking in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings 2026 by Subject, entering the global Top 400 in Engineering & Technology with a rank

of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. IITH secured 46 positions by 31 faculties in the Stanford /Elsevier Global Top 2% Scientists list 2025 across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 345+ full-time Faculty, 355+ non-teaching Staff and 5,720+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5640+ R&D Projects worth of Rs. 1800+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 13,750+ Publications, 2,76,400+ Citations, 163 h-index, 755 Patents (250 Patents in 2025, i.e., 0.75 patents per faculty in 2025, making it possibly the best Indian institute in terms of patents filed per faculty in a year), and about 300 Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: next-generation telecommunications, autonomous navigation, robotics & intelligent systems, semiconductors & devices, additive manufacturing, advanced materials & critical minerals, healthcare, energy, materials characterization, sustainability, climate change, smart mobility, EV technology, catalysis, quantum technologies, AI embedded computational engineering, design, AR/VR, waste management, and rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit *https://www.iith.ac.in/* || You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

**భారతదేశపు తొలి ఇన్ఫర్మేషన్ ఏజ్ మ్యూజియం (IAM) భవిష్యత్ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిచ్చేందుకు ఐఐటీ హైదరాబాద్‌లో 'ఇగ్నైట్ (IGNITE)' కార్యక్రమాన్ని ప్రారంభించింది.**

**ముఖ్యాంశాలు:**
● సమాచార యుగాన్ని తీర్చిదిద్దుతున్న సాంకేతికతలు, వినూత్న ఆలోచనలు మరియు ఆవిష్కర్తలను ప్రదర్శించేందుకు ఫోర్టెస్ (FORTESS) మరియు ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా చేపట్టిన చారిత్రాత్మక కార్యక్రమం.
● పారిశ్రామిక యుగం నుంచి సమాచార యుగం వరకు జరిగిన సాంకేతిక పరిణామాల ప్రయాణాన్ని ఆవిష్కరించే ఇంటరాక్టివ్ మ్యూజియం.
● పాఠశాల విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు మరియు సాంకేతికతపై ఆసక్తి కలిగిన వారికి స్ఫూర్తినిచ్చేలా రూపొందించిన మ్యూజియం.
● కృత్రిమ మేధస్సు (AI), కంప్యూటింగ్, రోబోటిక్స్, అధునాతన తయారీ, స్టార్టప్‌లు మరియు భవిష్యత్ సాంకేతికతలకు సంబంధించిన అనుభూతిని కలిగించే ప్రదర్శనలు మ్యూజియంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

హైదరాబాద్, జూన్ **29, 2026:** తదుపరి తరం ఆవిష్కర్తలకు స్ఫూర్తినిచ్చే లక్ష్యంతో చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా, భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IITH), ఫోర్టెస్ (FORTESS – Forum of Erstwhile TCS Leaders and Leading IT Advisors) భాగస్వామ్యంతో ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో **IAM IGNITE (ఇన్ఫర్మేషన్ ఏజ్ మ్యూజియం – IGNITE)**ను ప్రారంభించింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంతో, సమాచార యుగంలో ప్రపంచాన్ని మార్చిన ఆలోచనలు, సాంకేతికతలు, ఆవిష్కర్తలు మరియు సాంకేతిక పురోగతులను ప్రదర్శించేందుకు ఉద్దేశించిన దేశంలోనే ప్రత్యేకమైన జాతీయ మ్యూజియం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.
ఐఐటీ హైదరాబాద్‌లో నిర్మాణం చేపట్టనున్న ఈ మ్యూజియాన్ని, సందర్శకులు పారిశ్రామిక విప్లవం నుంచి నేటి కృత్రిమ మేధస్సు **(AI),** డిజిటల్ పరివర్తన, రోబోటిక్స్, అధునాతన తయారీ మరియు వ్యవస్థాపకత **(Entrepreneurship)** వరకు సాంకేతిక పరిణామ క్రమాన్ని ప్రత్యక్షంగా అనుభవించేలా రూపొందిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు మరియు సాధారణ ప్రజలను దృష్టిలో ఉంచుకుని రూపొందిస్తున్న **IAM IGNITE**, క్లిష్టమైన సాంకేతిక అంశాలను సులభంగా అర్థమయ్యేలా, ఆసక్తికరంగా మరియు స్ఫూర్తిదాయకంగా పరిచయం చేయనుంది.
క్యాంపస్ సందర్శనలు, ఆవిష్కరణల అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక ప్రదర్శనలు వంటి కార్యక్రమాల ద్వారా యువ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులకు ఐఐటీ హైదరాబాద్‌ను మరింత చేరువ చేసే సంస్థ ప్రయత్నాలకు ఈ కార్యక్రమం అనుగుణంగా ఉంది. క్యాంపస్‌ను సందర్శించే విద్యార్థులకు ఈ మ్యూజియం ప్రధాన ఆకర్షణగా మారి, శాస్త్రీయ ఆవిష్కరణలు మరియు ఇంజినీరింగ్ నవకల్పనలు మన దైనందిన జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో, భవిష్యత్తులో ఎలాంటి అవకాశాలను సృష్టిస్తున్నాయో అర్థం చేసుకునేందుకు దోహదపడుతుంది.
గతాన్ని సంరక్షించే సంప్రదాయ మ్యూజియంలకు భిన్నంగా, **IAM IGNITE** భవిష్యత్తుపై దృష్టి సారించనుంది. పరస్పర చర్యలతో కూడిన ప్రదర్శనలు, డిజిటల్ అనుభవాలు, సిమ్యులేషన్లు, కథనాలు మరియు ప్రత్యక్ష భాగస్వామ్యంతో సందర్శకులు మానవ పురోగతికి తదుపరి దశను ముందుకు నడిపిస్తున్న సాంకేతికతలను అనుభవించగలరు. ఈ మ్యూజియంలో కంప్యూటింగ్ మరియు కమ్యూనికేషన్ సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ మరియు ఆటోమేషన్, అధునాతన తయారీ, ఇండస్ట్రీ **4.0,** అంతరిక్ష మరియు ఏరోస్పేస్ సాంకేతికతలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలు, డిజిటల్ పరివర్తన, అలాగే శాస్త్ర, సాంకేతిక రంగాలు మరియు దేశ నిర్మాణంలో భారతదేశం చేసిన కృషి వంటి అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేయబడతాయి.
అలాగే, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, భారతదేశ సాఫ్ట్‌వేర్ విప్లవం, సాంకేతిక ఆధారిత వ్యవస్థాపకత (Technological Entrepreneurship), అలాగే రాబోయే దశాబ్దాల్లో ప్రపంచాన్ని ప్రభావితం చేయనున్న భవిష్యత్ ఆవిష్కరణలు వంటి సమాచార యుగం తీసుకొచ్చిన విశేష మార్పులను కూడా ఈ మ్యూజియం ప్రత్యేకంగా ప్రదర్శించనుంది.
ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ:
"సమాచార యుగం మానవ జీవితంలోని ప్రతి అంశాన్ని సమూలంగా మార్చివేసింది. మనం నేర్చుకునే విధానం, పనిచేసే తీరు, పరస్పరం సంభాషించే పద్ధతి, అలాగే ఆవిష్కరణలను సృష్టించే విధానాన్ని ఇది నిరంతరం పునర్నిర్వచిస్తోంది. **IAM IGNITE** అనేది సాంకేతికత, విజ్ఞానం మరియు స్ఫూర్తి ఒకే వేదికపై కలిసే కేంద్రంగా నిలుస్తుంది. విద్యార్థులు, పరిశోధకులు మరియు సందర్శకులు ఆవిష్కరణల అద్భుత ప్రయాణాన్ని ప్రత్యక్షంగా

అనుభవిస్తూ, మన భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న సాంకేతికతలను అర్థం చేసుకొని, తదుపరి తరం పరిష్కారాలను సృష్టించే ఆవిష్కర్తలుగా ఎదగడానికి ప్రేరణ పొందే వేదికగా దీనిని మేము భావిస్తున్నాము. క్యాంపస్ సందర్శనలు, అవుట్‌రీచ్ కార్యక్రమాల ద్వారా పాఠశాల విద్యార్థులు, యువ ఆవిష్కర్తలతో ఐఐటీ హైదరాబాద్ మరింతగా అనుసంధానమవుతున్న ఈ సమయంలో, ఈ మ్యూజియం వారి ఆసక్తిని రేకెత్తించి, అన్వేషణను ప్రోత్సహించి, భావి శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు మరియు సమాజంలో మార్పు తీసుకువచ్చే నాయకులను తీర్చిదిద్దే ద్వారంగా నిలుస్తుంది. ముఖ్యంగా చిన్నారుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది'' అని తెలిపారు.

ఫోర్టెస్ **(Forum of Erstwhile TCS Leaders and Leading IT Advisors)** ఉపాధ్యక్షుడు **శ్రీ ఎస్. మహాలింగం మాట్లాడుతూ:**

''**IAM IGNITE** కేవలం ఒక మ్యూజియం మాత్రమే కాదు; ఇది జిజ్ఞాస, ఆవిష్కరణ మరియు ఉన్నత లక్ష్యాలకు ప్రేరణనిచ్చే ఉత్ప్రేరకం. సాంకేతిక పురోగతి, వినూత్న పరిశోధనలు, పారిశ్రామిక విజయగాథలు మరియు భవిష్యత్ అవకాశాలను ఒకే వేదికపై తీసుకురావడం ద్వారా, సమాచార యుగంలోని తదుపరి అధ్యాయాన్ని రూపుదిద్దడంలో సందర్శకులు క్రియాశీల భాగస్వాములుగా మారేందుకు ఈ మ్యూజియం స్ఫూర్తినిస్తుంది. ముఖ్యంగా భారతదేశ సాంకేతిక భవిష్యత్తును నిర్దేశించబోయే యువతలో ఆవిష్కరణలపై అవగాహన, భవిష్యత్ దృష్టితో ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించే జాతీయ వేదికగా ఈ కార్యక్రమం అభివృద్ధి చెందుతుందని మేము విశ్వసిస్తున్నాము'' అని అన్నారు.

**IAM క్యూరేటర్, విజువల్ క్వెస్ట్‌కు చెందిన శ్రీ బిరాద్ యాజ్నిక్ మాట్లాడుతూ:**

''నిజమైన మార్పు అట్టడుగు స్థాయి నుంచే ప్రారంభమవుతుంది. సమాచార యుగ సాంకేతికతలు భారతదేశంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే పరివర్తనాత్మక శక్తిగా మారినప్పుడే సమగ్ర మార్పు సాధ్యమవుతుంది'' అని అన్నారు.

ఈ మ్యూజియాన్ని **2026** డిసెంబర్ నాటికి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఇన్ఫర్మేషన్ ఏజ్ మ్యూజియంల జాతీయ నెట్‌వర్క్‌లో ఇది ఒక ముఖ్యమైన భాగంగా మారనుంది. విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వం మరియు సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, ఆవిష్కరణలపై అవగాహన, సాంకేతిక విద్యాభివృద్ధి మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించే చైతన్యవంతమైన వేదికను ఈ కార్యక్రమం రూపొందించనుంది.

---

## IAM గురించి

IAM (ఇన్ఫర్మేషన్ ఏజ్ మ్యూజియం)**ను దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయబడే, పరస్పరం అనుసంధానమైన భౌతిక–డిజిటల్ (ఫిజిటల్) మ్యూజియంల జాతీయ నెట్‌వర్క్‌గా రూపొందిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సందర్శకులను చేరుకునేలా ఏర్పాటు చేయనున్న **IAM IGNITE** కేంద్రాలు అభ్యాసం, స్ఫూర్తి మరియు కొత్త విషయాల ఆవిష్కరణకు చిరస్మరణీయ కేంద్రాలుగా అవతరించనున్నాయి. ఈ మ్యూజియంలు శాస్త్రీయ క్రమశిక్షణను కథనాల శక్తితో మేళవించి, సందర్శకుల్లో జిజ్ఞాస, సృజనాత్మకత మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించే వినూత్న అనుభవాలను అందించనున్నాయి.

విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వం మరియు సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువస్తూ, భావి శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు మరియు సమాజంలో మార్పు తీసుకువచ్చే నాయకులకు స్ఫూర్తినివ్వడం IAM లక్ష్యం. అదే సమయంలో, ప్రపంచ ఆవిష్కరణల రంగంలో భారతదేశం పెరుగుతున్న పాత్రను కూడా ఈ మ్యూజియం వ్యవస్థ ప్రముఖంగా చాటిచెప్పనుంది.

## ఫోర్టెస్ (FORTESS) గురించి

ఫోర్టెస్ **(FORTESS – Forum of Erstwhile TCS Leaders and Leading IT Advisors)** అనేది మాజీ టీసీఎస్ నాయకులు మరియు ప్రముఖ ఐటీ సలహాదారులు సమాజ అభివృద్ధి లక్ష్యంతో స్థాపించిన లాభాపేక్షలేని సంస్థ. సాంకేతికత, ఆవిష్కరణ, తయారీ రంగంలో అత్యుత్తమత, భవిష్యత్ నైపుణ్యాలు, విద్య మరియు సామాజిక ప్రభావాన్ని ప్రోత్సహించేందుకు విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు మరియు పరిశోధనా సంస్థలతో భాగస్వామ్యంగా ఈ సంస్థ పనిచేస్తోంది.

అనుభవజ్ఞులైన నిపుణుల సమిష్టి అనుభవాన్ని వినియోగించుకుంటూ, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విజ్ఞాన భాగస్వామ్య కార్యక్రమాలకు మద్దతు అందించడం, అలాగే భావి సాంకేతిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు మరియు సమాజంలో మార్పు తీసుకువచ్చే నాయకులను తీర్చిదిద్దేందుకు అవసరమైన వేదికలను రూపొందించడం కోసం ఫోర్టెస్ కృషి చేస్తోంది.

## ఐఐటీ హైదరాబాద్ గురించి

2008లో స్థాపించబడిన భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IITH), కేవలం 17 సంవత్సరాల వ్యవధిలోనే విద్యా, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌ల రంగాల్లో విశిష్ట స్థాయిని సాధించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025)లో ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో ఐఐటీ హైదరాబాద్ 7వ స్థానాన్ని (ఈ ఏడాది తొలి తరం ఐఐటీలలో ఒకదాన్ని అధిగమిస్తూ) మరియు ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని సాధించింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి ఎప్పటికప్పుడు దేశంలోని టాప్-10 ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో తన స్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తోంది.

QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో IITH ప్రపంచవ్యాప్తంగా 588వ స్థానాన్ని, QS ఆసియన్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 270వ స్థానాన్ని పొందింది. అధ్యాపకుడికి లభించిన పరిశోధన ఉల్లేఖనాల (Citations per Faculty) పరంగా ప్రపంచవ్యాప్తంగా 123వ స్థానంలో నిలిచింది. QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026 బై సబ్జెక్ట్‌లో ఇంజినీరింగ్ & టెక్నాలజీ విభాగంలో ప్రపంచ టాప్-400లో 395వ స్థానాన్ని సాధించడం ద్వారా, 2025లోని 501–550 స్థాయి నుంచి గణనీయమైన పురోగతిని నమోదు చేసింది.

స్టాన్‌ఫోర్డ్ / ఎల్సీవియర్ గ్లోబల్ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితా–2025లో, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 31 మంది అధ్యాపకులు రెండు విభాగాల్లో మొత్తం 46 స్థానాలను సాధించారు. “మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు నవకల్పనలు” (*Inventing & Innovating in Technology for Humanity – IITH*) అనే నినాదంతో సంస్థ అత్యుత్తమత వైపు నిరంతరం కృషి చేస్తోంది.

345 మందికి పైగా పూర్తి స్థాయి అధ్యాపకులు, 355 మందికి పైగా బోధనేతర సిబ్బంది, 5,720 మందికి పైగా విద్యార్థులతో (వీరిలో సుమారు 60 శాతం పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు), ఐఐటీ హైదరాబాద్ పరిశోధనకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. సంస్థలో రూ.1,800 కోట్లకు పైగా విలువైన 5,640కి పైగా పరిశోధన మరియు అభివృద్ధి (R&D) ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. 2025–26లో మాత్రమే రూ.245 కోట్లకు పైగా పరిశోధన నిధులు సమకూరాయి. ఇప్పటివరకు 13,750కి పైగా పరిశోధనా ప్రచురణలు, 2,76,400కి పైగా ఉల్లేఖనలు (Citations), 163 హెచ్-ఇండెక్స్, 755 పేటెంట్లు నమోదయ్యాయి. 2025లో మాత్రమే 250 పేటెంట్లు దాఖలు చేయడం ద్వారా ఒక్కో అధ్యాపకుడికి సగటున 0.75 పేటెంట్లు నమోదు చేసి, సంవత్సరానికి అధ్యాపకుడికి అత్యధిక పేటెంట్లు దాఖలు చేసే భారతీయ విద్యాసంస్థలలో అగ్రగామిగా నిలిచే అవకాశాన్ని IITH సాధించింది. అదనంగా, సుమారు 300 స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా 1,100కి పైగా ఉద్యోగాలను సృష్టించడంతో పాటు రూ.1,500 కోట్లకు పైగా ఆదాయాన్ని అందించే స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసింది.

ఐఐటీ హైదరాబాద్‌లో ప్రధాన పరిశోధనా రంగాలు: తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, స్వయంచాలక నావిగేషన్ వ్యవస్థలు, రోబోటిక్స్ మరియు మేధో వ్యవస్థలు, సెమీకండక్టర్లు మరియు పరికరాలు, అడిటివ్ తయారీ, అధునాతన పదార్థాలు మరియు కీలక ఖనిజాలు, ఆరోగ్య సంరక్షణ, ఇంధన రంగం, పదార్థాల విశ్లేషణ (మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్), స్థిరమైన అభివృద్ధి, వాతావరణ మార్పులు, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహన (EV) సాంకేతికత, ఉత్ప్రేరక శాస్త్రం (క్యాటలిసిస్), క్వాంటమ్ సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు ఆధారిత కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR), వర్చువల్ రియాలిటీ (VR), వ్యర్థాల నిర్వహణ మరియు గ్రామీణాభివృద్ధి.

.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit *https://www.iith.ac.in/* || You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**